# భవిత


డా।। ఈడుపుగంటి పద్మజారాణి

ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పి.జి. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పి.జి. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బి.ఎల్.

జ్యోతిష్య వాస్తు పండితురాలు

శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814

www.padmajaastro.com




సంఖ్య 5, తెనాలి లో పుట్టాను. నా ఫ్యూచర్ వంటి జాగ్రత్తలు సూచించగలరు

– షేక్ అబ్దుల్ కరీ, తెనాలి

మీది మీనరాశి, ఉత్తరభాద్ర నక్షత్రం, కుంభ లగ్నం ప్రతిశుక్రవారం దవాలయ సందర్శన మంచిది. ఇప్పటి దాకా ఎలా వుందో ఇక ముందు అదే మీ భవిష్యత్తు . జీవితాన్ని మొత్తం ఈ పాటికి అనుభవం మీద గ్రహించారు. ఇక ముందు మార్పు లేదు.

★★★

**నేను 31.8.72, ఉదయం 6.23 కిపుట్టాను. గత 15 సంవత్సరాలు విద్య, ఉద్యోగం మొద లైన రంగాల్లో నిలబడక అసంతృప్తితో ఉన్నాను. రాహుదశ కారణం అని పెద్దలు చెప్పారు. ఇప్పుడు గురుదశ వచ్చినా పరి స్థితి మార్పులేదు. అవివాహితుడిని. వివాహా నికి, జీవితంలో ఎదుగుదలకి పరస్పర సంబంధం వుందా? తెలియ జేయండి.**

**– పోరుపల్లి వెంకట నరసింహారావు, రాజమండ్రి**

మీది వృశ్చి 4వ పాదం, సింహలగ్నం, గురు దశ నడుస్తోంది. ఈ దశ 2013 మే దాకా వుంది. మీ జాతకానికి గురువు యోగ కార కుడు, శని కళత్రకారకుడు(7వ ఇంట వాడు) తప్పకుండా 2011 నవంబరు నాటికి మార్పు తథ్యం. గోమేధికం, నవరత్నాలు, పగడం తీసేసి కుడి చేతి వుంగరం వేలికి రూబీ పుష్యరాగం ధరించి దక్షిణ ద్వారం లేకుండా చూడాలి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు :** ..............................

**పుట్టిన తేదీ :** ..............................

**పుట్టిన సమయం :** ........................

**పుట్టిన వూరు (మండలం) :** ..............

**ప్రశ్న :** ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత'

'సూర్య' ఆదివారం

*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫ్యాక్స్: 040 2360 0024*

sunday@suryaa.com

★★★

**నేను 12.10.70 మధ్యాహ్నం 2.30 నిమి షాలకు పుట్టాను. నేను ఏ పనిచేసినా కలిసి రావడం లేదు. నా భవిష్యత్తు కొంచెం చెప్పి, పరిష్కారాలు తెల్పండి.**

– ఎ. మహమ్మద్ రఫీక్, కోసిగి

మీది పూర్వాభద్ర 1వ పాదం, కుంభరాశి, మకరలగ్నం 2007 సెప్టెంబరు నుంచి 2012 మే దాకా ఇబ్బందులుంటాయి అష్టమ శని ప్రభావం వలన ఏ పని చేసినా ఆటంకాలు తప్పవు. జాగ్రత్త అవసరం. ప్రస్తుత దశ బుధ/రవి 2011 సెప్టెంబరు దాకా మీకు 2014 ఫిబ్రవరి నుంచి మంచి సమయం బుధ/రాహు దశ అపుడు మీకు కొన్ని ఇబ్బందులుంటాయి. బుధ, రాహు వులు రెండు షష్ట అష్టకాలుగా వున్నాయి. జాగ్రత్తలుః ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన మంచిది. దక్షిణ ద్వారం మంచిది కాదు. డైమండ్ 11 సెంట్స్ ఎడమ చేతి మధ్య వేలికి ధరించాలి.

★★★

**నేను 18.1.83 పగలు 7.15 గం!!లకు జన్మించాను. నేను ఏ రత్నం ధరించాలి? నా రాశి, నక్షత్రం, లగ్నం, నా లక్కీ నెంబర్స్, కలర్స్ గురించి వివరించండి.**

– ఎం. వీరయ్య సికిందరాబాద్

మీ లక్కీ నంబర్స్ 5,6,8ః నీలం పచ్చ గులాబీ మంచిరంగులు, మీరు డైమండ్ ఎడమ చేతి మధ్య వేలికి ధరించాలి మీకు ఈశాన్యం పనికి రాని ద్వారం.

★★★

**నేను 2.10.77, రాత్రి 10.05 గం!!లకు జన్మించాను. నా రాశి, లగ్నం, తెలిపి నా వివాహ సమయం చెప్పండి.**

– జె.శ్రీనివాసు,తణుకు

రోహిణి2 పాదం, వృషభరాశి, వృషభలగ్నం, మీకు గురువులో శని నడుస్తున్నది. 2012 ఆగస్టు నుంచి 2014 నవంబరు దాకా గురు వులో బుధ దశ మొదలు అది వివాహ సమ యం. ముందుగా పచ్చ,నీలం కలిపి కుడి చేయి మధ్య వేలికి ధరించి, పడమర ద్వారం లేకుండా చూడండి.

**29.9.64 ఉదయం 7.15. నా వృత్తి, వైవా హిక జీవితం ఎలా వుంటాయి?**

**– రాజోలు సత్యనారాయణ, పాలకుర్తి**

ఆరుద్ర 4వ పాదం, మిథున రాశి, కన్యా లగ్నంః ప్రస్తుతం బుధ దశలో కుజ అంత ర్దశ, అర్ధాష్టమ శని 2009 నుంచి 2012 మే దాకా అన్ని విషయాల్లో జాగ్రత్త అవస రం. మీరు డైమండ్ ఎడమ చేతి మధ్య వేలికి 11సెంటనే ధరించి ఈశాన్యం ద్వారం వదిలే యాలి. అన్నీ అప్పుడు చక్కగా వుంటాయి.

**పుట్టిన తేది 12.8.66. వివాహం ఎప్పుడు అవుతుంది?**

**– గంటి వెంకట సుబ్రహ్మణ్య శర్మ, అమలాపురం**

మీరు పుట్టిన సమయం రాయలేదు. కనుక చెప్పడం కష్టం.

★★★

**నేను ప్రేమించి వివాహం చేసుకున్న నా భార్య నా నుండి విడిపోయి పుట్టింట్లో వుంది. నాకు ఆమె అంటే చచ్చేంత ప్రేమ చచ్చేంత ప్రేమ. ఆమె పుట్టిన తేది 12.5.70 మేం కలిసి వుంటామా? విడిపోతామా? పరిహారాలు చెప్పండి. మా వివాహ సమయం 23.3.87.**

**– కోలిపాక శ్రీనివాసు, బెల్లంపల్లి**

మీ భార్యమీద వల్లమాలిన అనురాగానికి సంతోషం. మీరు పుట్టిన సమయం, ఆమెదది పూర్తిగా చెబితే మేం సహాయం చేయగలం. కేవలం తారీఖు చెబితే చెప్పడం కష్టం. ఆమె జన్మ సమయం, మీ జన్మ సమయం, వివాహ సమయం, స్థలం, సంవత్సరం అన్నీ తెలిపితే చాలా మంచిది.

★★★

**నేను పుట్టిన తేది 3.3.46, మధ్యాహ్నం 11.30 గంటలకు . నాకు పిత్రార్జిత ఆస్తి ఒక ఇల్లు విజయవాడలో ఉంది. నేను జీవించి ఉండగానే నా సంతానానికి(3ముగ్గు రు) ఇవ్వదలిచాను ఇల్లు అమ్మాలంటే నా గ్రహబలం బాగుందా? పేచీల మధ్య, కొట్లా టలు లేకుండా అమ్మగలనా? తర్వాత ఎప్పటి లాగా స్వగృహం కొనే అవకాశం వుందా?**

**– శివారమకృష్ణ శర్మ, విజయవాడ**

మీది శతభిషం 2 పాదం, కుంభరాశి, వృషభ లగ్నం కేతువులో/మఖ నడుస్తున్నది. 2011 ఏప్రిల్ దాకా మీ 2009 ఏంచి 2012 దాకా అష్టమ శని వల్ల అనేక చిక్కులు వుంటాయి. పైగా కేతువు లగ్నంలో 8వ ఇంట వుండి ద్వితీయంలో కుజుడు వ్యయాధిపతి. రెండవ ఇంట వుండి లగ్నంలో 8వ కేతువు వల్ల, అష్టమ కేతువు వల్ల పేచీలు తప్పవు.2012 మే దాకా జాగ్రత్తలు తీసుకోండి. మీ ఇల్లు పశ్చిమ ముఖం అయినా, అష్టమశని ప్రభావం వల్ల 2012 దాకాఅమ్మకం విష యంలో జాగ్రత్తగా వుండాలి.